పాఠం 5

# సలకంచెరువు - పీఠభూమిలో ఒక గ్రామం

*కిందటి అధ్యాయంలో మనం సారవంతమైన నేలలు, నీటి వసతి కలిగిన కోస్తా మైదానంలోని ఒక గ్రామం గురించి తెలుసుకున్నాం. దీనికి భిన్నంగా తక్కువ వర్షపాతం, అంతగా సారవంతం కాని నేలలు ఉన్న ప్రాంతంలో జీవనవిధానం ఎలా ఉంటుందో మీరు ఊహించగలరా? తరగతిలో చర్చించండి.*

## దక్కను పీఠభూమి

4వ పాఠంలో పటం .1ని జాగ్రత్తగా గమనించండి. ఆంధ్రప్రదేశ్‌లోని పీఠభూములు చాలావరకు దక్కన్ పీఠభూమిలో భాగమే. ఎత్తుగా ఉండి సమతలంగా ఉన్న నేలలను పీఠభూములు అంటారు. నెల్లూరునుంచి ప్రారంభించి పెన్నానది వెంబడి పోతే మనం కోస్తా మైదానాన్ని దాటి వెలికొండలను చేరుతాం. కడప, అనంతపురం జిల్లాలలోని పీఠభూమి ప్రాంతాన్ని చేరాలంటే మనం వెలికొండలను ఎక్కాల్సి ఉంటుంది. వెలికొండల వాలు నిటారుగా ఉండడంవల్ల దాని పాదపీఠంవద్ద పీఠభూముల ఏర్పాటు జరిగినట్లు తెలుస్తున్నది.

మైదానాలలో మాదిరిగా కాకుండా పీఠభూములలో చాలా చిన్న చిన్న కొండలు, కొండల వరసలు, కొండ చరియలు ఉంటాయి. మధ్యమధ్య సమతల ప్రదేశాలు ఉంటాయి. అందువల్ల ఈ పీఠభూములలో వ్యవసాయం, ప్రజల నివాసాలు కొన్ని చోట్ల మాత్రమే సాధ్యపడతాయి. ఈ ప్రాంతాలన్ని చాలా వరకు రాళ్ళతో కూడిన నేల పొరలతో ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ప్రాంతాలలో ముఖ్యమైన విషయం ఏమంటే వర్షపాతం చాలా తక్కువగా ఉంటుంది. ఇలాంటి అననుకూలమైన ప్రాంతాలలో ప్రజల జీవన విధానం గురించి తెలుసుకోవాలనిపించి అనంతపురం జిల్లాలోని ఒక గ్రామాన్ని సందర్శించాం.

## సలకంచెరువు

చాలా కొండలు, బండలు, రాళ్ళు దాటిన తరవాత మేం చివరకు సలకంచెరువు చేరుకున్నాం. ఇది అనంతపురానికి ఈశాన్యం దిశగా 30 కి.మీ దూరంలో గల సింగనమల మండలంలో ఉంది. ఆ ఊరిలో ఉన్న చెరువు పేరుమీదే ఈ ఊరిని సలకంచెరువుగా పిలుస్తున్నారు. పడమర, ఉత్తర, దక్షిణ వైపుగా ఉన్న కొండలలో కురిసిన వర్షం ఈ చెరువులోకి చేరుతుంది. అయితే ఈ చెరువు ఈ రోజు ఎండిపోయి ఉంది. పల్లె ప్రజలు మాతో చెప్పినదాన్ని బట్టి ఈ చెరువు 20 సంవత్సరాలుగా ఎండిపోయి ఉందని తెలిసింది.



*చిత్రం 5.1 : ఎండిపోయిన సలకంచెరువు*

© SCERT not to be republished

చేసుకుంటాయి. పంటల వేళ్ళు బాగా లోతుకు వెళ్ళి వ్యాపించడానికి అనుకూలంగా ఈ నేలలు ఉండవు. అందువల్ల చాలా భూములలో ఒక పంటతర్వాత మరొక పంట వేయటానికి ఎక్కువ సమయం అవసరమే కాక కొన్ని సార్లు సేద్యం చేయకుండానే భూమిని వదిలేస్తారు. కొన్ని ప్రాంతాలలో మాత్రమే సారవంతమైన, మెత్తని, లోతైన నేలలు ఉన్నాయి.

ఏదేమైనా క్రమంగా అటువంటి నేలలు క్షీణించి పంటను పండించటానికి వీలు కాని చౌడు నేలలుగా మారుతున్నాయి. చౌడునేలల్లో ఎక్కువగా సున్నం, క్షారలవణాలు ఉంటాయి. ఇవి తేమను పీల్చుకోలేవు. కాబట్టి అన్ని రకాల పంటలు పండించడానికి ఆ నేలలు పనికిరావు.



*చిత్రం 5.2 : సలకంచెరువు గ్రామం చిత్తుపటం (స్కెచ్)*

- సలకంచెరువు చిత్రాన్ని చూడండి. గ్రామానికి, చెరువుకు మూడు వైపులా కొండలను చూశారా?
- చాలాకాలం నుంచి చెరువు ఎందుకు ఎండిపోయి ఉందో కారణాలు చెప్పగలరా?

- మైదానాల నేలలతో పీఠభూముల గ్రామాలలోని నేలలను పోల్చి చూడండి. ఈ రెండింటిలో వ్యవసాయానికి ఏవి అనుకూలవో వివరించండి.

© SCERT not to be republished

## నేలలు

కొండల వాలు కింద పొలాలున్నాయి. అందువల్ల చాలా వరకు రాళ్ళు దొర్లి పొలాల్లో పడుతుంటాయి. ఇక్కడ మట్టి ఎర్రరంగులో ఉంటుంది. కాని అది రెండు మూడు అడుగుల లోతు వరకు మాత్రమే ఉంటుంది. ఈ నేలలు తక్కువ సారవంతమై, తక్కువ తేమను మాత్రమే నిలవ



*చిత్రం 5.3 : కొండ చరియలలో రాళ్ళతో కూడిన ఎర్రనేలలు*

## శీతోష్ణస్థితి, వర్షపాతం

జూన్‌నుండి నవంబర్ వరకు వర్షపాతం ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో చాలా తక్కువగా వర్షం పడుతుంది. ఈ వర్షం ఆధారపడదగినదిగా ఉండదు. ఏ సంవత్సరంలో కూడా చాలినంత వర్షం పడదు. కరువు తరచుగా పునరావృతం అవుతుంటుంది. ఇలాంటి కరువు వల్ల పంటలకే కాక తాగడానికి కూడా నీరు దొరకదు. ఒకవేళ రైతు పంట వేశాక, వర్షం పడకపోతే పంట ఎండిపోతుంది. రాష్ట్రంలోని తక్కువ, నిలకడలేని వర్షపాతం గల ఈ ప్రాంతాన్ని కరువుకు గురి అయ్యే ప్రాంతం అంటారు.

- కోస్తా మైదానం, పీఠభూమి ప్రాంతాలలోని గ్రామాలలో వర్షపాత పరిస్థితిని వివరించండి.
- మీ ప్రాంతంలో వర్షపాతం నిలకడగాను, ఆధారపడదగినదిగాను ఉంటుందా? పెద్దలను అడిగి తెలుసుకొని రాయండి.

## నీటివనరులు

వర్షాలు తక్కువగా కురవటంవల్ల, ఎప్పుడు కురుస్తాయో తెలియనందువల్ల ఈ ప్రాంతాలలోని ప్రజలు వర్షపునీటిని నిలవ చేసుకుంటారు. భూగర్భ జలాలను ఉపయోగించుకుంటారు. సలకంచెరువు సమీపంలో ఎలాంటి వాగులుకానీ లేదా కాలువలుకానీ లేవు.

### ఎ) చెరువులు

ఈ ప్రాంతాలలోని ప్రజలు వంకలు వాగుల ద్వారా కిందికి ప్రవహించే వర్షపు నీటిని నిలవ ఉంచుకోటానికి పూర్వ కాలంలో పెద్ద పెద్ద చెరువులను నిర్మించారు. పీఠభూమి ప్రాంతాలలో సహజంగా ఉండే అగాధాలు, చిన్న చిన్న కొండలవల్ల ఇటువంటి చెరువులను నిర్మించడం సులభం. చుట్టు పక్కల ఉన్నటువంటి కొండల నుంచి నీరు ఎలా కిందికి వస్తుందో రెండు కొండల మధ్య అడ్డంగా కట్టిన ఒక చిన్న గోడ ఎక్కువ నీటిని ఎలా నిల్వచేయగలదో మీరు సలకంచెరువు దగ్గర చూడగలరు. ఇటువంటి చెరువులు అనంతపురం జిల్లాలో వేలకొద్దీ ఉన్నాయి. ఈ చెరువులతోపాటు అనేక గ్రామాలలో జంతువులకు నీటిసౌకర్యం కల్పించడానికి కొన్ని చిన్న కుంటలను కూడా మనం చూస్తాం.

పూర్వం ఈ గ్రామంలోని ప్రజలందరూ కలిసి చెరువులను బాగుచేయడానికి పూనుకొనేవారు. నీరు ఏ ప్రదేశంనుంచి వస్తుందో ఆ దారిని శుభ్రం చేసుకొనేవారు. చెరువులలోని నీటిని అవసరమైనప్పుడు ఉపయోగించేవారు. అయితే గత ముప్ఫైఏళ్ళుగా ఈ జాగ్రత్తలు తీసుకోడం తగ్గిపోయింది. ఫలితంగా సలకం చెరువులాంటి చెరువులన్నీ ఎండిపోయాయి.

- చెరువులు నేలలను సారవంతం చేయడానికి, వర్షపు నీటిని నిల్వ చేయడానికి, నదుల వరదలను నివారించడానికి, భూగర్భ జలాలను పెంచడానికి ఎలా ఉపయోగపడతాయి? తరగతిలో చర్చించండి.
- మీ దగ్గరలో ఉండే చెరువును సందర్శించండి. అది నీటిపారుదలకు, పంటలను పండించడానికి ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకోండి.



*చిత్రం 5.4 : సలకంచెరువుకు వెళ్ళే దారిలో ఉన్న సింగనమల చెరువు*

© SCERT not to be republished

## బి) బావులు, గొట్టపు బావులు

చెరువులలో నిల్వ చేసిన నీటిని భూములకు మళ్ళించవచ్చు. బావులలో భూగర్భ నీటిని పైకి తెచ్చి పొలాలకు ఉపయోగించవచ్చు. పీఠభూమి ప్రాంతంలో బావులను తవ్వటం చాలా కష్టంతో కూడిన పని. ఎందుకంటే అక్కడి నేల రాళ్ళతో కూడి ఉంటుంది. ఒక వేళ రాళ్ళను పగలగొట్టి బావులు తవ్వినా, నీరు పడవచ్చు లేదా పడకపోవచ్చు. తక్కువ వర్షపాతం వల్ల నీరు చాలా ఎక్కువ లోతులో ఉంటుంది. బావులలో తక్కువ నీరు ఉండడం వల్ల ఒకసారి నీరు వ్యవసాయానికి వాడిన తర్వాత తిరిగి నీరు పెట్టాలంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.

ఇటీవల కాలంలో రైతులు ఎక్కువగా బావులకు బదులు గొట్టపు బావులను వాడుతున్నారు. మైదాన ప్రాంతాలలో గొట్టపు బావుల గురించి మీరు చదివారు. పీఠభూమి ప్రాంతంలో గొట్టపు బావులను తవ్వడం చాలా ఖర్చుతో కూడిన పని. సలకంచెరువులో నీరు 250 అడుగుల లోతులో ఉంటుంది. రైతులు ఎక్కువ మొత్తంలో డబ్బును బోరుబావుల కోసం ఖర్చు పెడుతున్నారు. వాళ్ళు ప్రతి సంవత్సరం వందలకొద్ది అడుగుల లోతుకు తవ్వుతూ 1000 అడుగులు, అంతకు మించి లోతుకు వెళుతున్నారు. ఏదో ఒక గొట్టపు బావిలో అయినా నీరు పడకపోతుందా అనే ఆశతో ఎక్కువ గొట్టపు బావులు తవ్వుతూ ఉన్నారు. కొంతమంది రైతులు మాత్రమే ఎక్కువ ధనాన్ని వాటిపైన వెచ్చిస్తున్నారు. కేవలం 5 నుంచి 10 మంది ఎక్కువ భూములు ఉన్న రైతులకు మాత్రమే గొట్టపు బావులున్నాయి. మిగిలిన రైతులు వర్షంమీదనే ఆధారపడుతున్నారు. క్రమ క్రమంగా గొట్టపు బావుల సంఖ్య పెరుగుతూ ఉండటం వల్ల చెరువులు, కుంటలను పట్టించుకునేవారు లేక ఎండిపోతున్నాయి. నాడు చెరువులను గ్రామంలోని జంతువులు, ప్రజలు అందరూ వినియోగించుకోగా, నేడు గొట్టపు బావుల్ని కేవలం ఒకరు, ఇద్దరు మాత్రమే ఉపయోగిస్తున్నారు.

- సలకంచెరువు గ్రామంలో లభ్యమయ్యే నీటి వనరులు ఏవి?

### భూగర్భజలాలు తరగిపోవటం – ఒక విస్తృతమైన సమస్య

ఆంధ్రప్రదేశ్ పీఠభూమి ప్రాంతంలో ఉన్న రైతులంతా వాణిజ్య పంటలను పండించటానికి ఎక్కువ సంఖ్యలో గొట్టపు బావులను తవ్వుతున్నారు. దీనివల్ల భూగర్భజలాల వినియోగం ఎక్కువ అవుతుంది. అయితే వర్షాలవల్ల నిల్వ ఉన్న నీటి శాతం కంటే వినియోగం ఎక్కువగా ఉన్నందున, బావులలో నీరు ప్రతి సంవత్సరమూ లోతుకెళ్ళి పోతోంది. ఫలితంగా అతి తక్కువ కాలంలోనే అవి ఎండిపోతున్నాయి.

మీ ప్రాంతంలోని ప్రజలు కూడా ఇలాంటి సమస్యలతో బాధపడుతున్నారా? వాటికి కారణాలను కనుక్కొని, ఎలా నివారించాలో చర్చించండి.

## వ్యవసాయం, పంటలు

సలకంచెరువులోని రైతులు ఖరీఫ్ లేదా ఋతుపవన కాలంలో ఒకే ఒక్క పంటను పండిస్తారు. పూర్వం రైతులు ప్రధానంగా ఆహార పంటలు– చిరుధాన్యాలు (రాగి, కొర్ర, సజ్జ), పప్పు ధాన్యాలు, కొద్దిగా వరి పండించేవారు.

చిరు ధాన్యాల లాంటి పంటలు సారవంతంగా లేని భూమిలో కూడా అతి తక్కువ నీటితో పండుతాయి. చెరువు నీటిని వాడి వరిపంటను పండిస్తారు. ఈ ఆహార పంటలతో పాటుగా రైతులు పత్తి, వేరుసెనగ పంటల్ని పండించి మార్కెట్‌లలో అమ్ముతారు.

గత 20 లేదా 30 ఏళ్ళనుంచి పండించే పంటల్లో గుర్తించదగిన మార్పు వచ్చింది. రైతులు చిరుధాన్యాలు, పప్పు దినుసులు, ఆహార పంటలను పండించడం తగ్గించి వాటికి బదులుగా వేరుసెనగ, మిరప పండిస్తున్నారు. కొన్ని సార్లు వేరుశెనగ చేన్ల మధ్యలో జొన్న, మొక్కజొన్న మరియు కంది కూడా పండిస్తారు.

సాధారణంగా జూన్, జులై మాసాలలో 10 రోజులపాటు తొలకరి వానలు కురుస్తాయి. అప్పుడు వారు పంట పొలాల్లో వేరుసెనగ విత్తనాలను చల్లుతారు. ఒకవేళ వర్షం ఆలస్యంగా వస్తే, అంటే

© SCERT not to be republished

తీయించడానికి ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుందని అతడు బాధపడ్డాడు. కాబట్టి అతడు దాన్ని పశువులకు మేతగా వదిలేశాడు. మేము ఆ గ్రామానికి వెళ్ళేటప్పటికి చాలా మంది రైతులు పంటను నష్టపోయి ఉన్నారు. ప్రభుత్వం ఆ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించింది. "ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నామని" ఆదినారాయణరెడ్డి చెప్పారు.

గొట్టపు బావులు ఉన్న కొద్దిమంది రైతులు మాత్రమే వారి పంటలను కాపాడుకొని వచ్చిన పంటను మార్కెట్‌లో అమ్ముతున్నారు.



చిత్రం 5.5 : కరవువల్ల దెబ్బతిన్న వేరుశెనగ పంట

ఆగస్టులో వస్తే వారు జొన్న, కందిపంట వేస్తారు. అక్టోబరు, నవంబరు మాసాల్లో తిరిగి వానలు కురిస్తే వేరుసెనగ పంట బాగా పండుతుంది. లేకపోతే వేరుసెనగ పంట ఎండిపోతుంది.

అదినారాయణరెడ్డి ఐదు ఎకరాల భూమిలో వేరుసెనగ పంటను పండించారు. అయితే నీటిపారుదల, వర్షపాతం లేకపోవడంవల్ల అతని పంట ఎండిపోయింది. పంటవల్ల వచ్చే ఆదాయం కంటే ఆ ఎండిపోయిన వేరుసెనగ పంటను



చిత్రం 5.6 : వేరుసెనగపంటను తరలిస్తున్న రైతు

## భిన్నమైన వ్యవసాయ విధానం

మేము ఈ ప్రాంతంలో నిస్సారమైన నేలలు, అనిశ్చిత వర్షపాతం గమనించాం. రైతులు రసాయన ఎరువులను ఉపయోగించాల్సి వస్తోంది. ప్రతి సంవత్సరం వేరుసెనగ లాంటి పంటలు పండించడానికి గొట్టపు బావులను ఆశ్రయించాలి. ఇక మూడవ సమస్య పురుగులు, కీటకాలు, పంటను ఆశించే తెగుళ్ళు. ఈ సమస్యను అధిగమించడానికి రైతులు ఖరీదైన క్రిమిసంహారక మందులను వినియోగిస్తున్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రైతులు వారు ఉపయోగించే వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలనే ఆలోచనలో పడ్డారు. సేంద్రియ ఎరువుల వాడకం, గట్లు నిర్మించడం మొదలైన పద్ధతుల ద్వారా తమ భూములను సారవంతం చేయడం ముఖ్యమని వీరు భావిస్తున్నారు. ఈ రైతులు వాణిజ్య పంటైన వేరుసెనగ కాకుండా పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, పురాతన చెరువులు, వాగులు వంటి వాటిని పునరుద్ధరించాలని ప్రయత్నిస్తున్నారు. పురుగులు, క్రిములను నియంత్రించడానికి సేంద్రియ పదార్థాలైన వేప ద్రావణం వంటి వాటిని ఉపయోగించాలనుకుంటున్నారు.

ఈ భిన్నమైన వ్యవసాయ విధానం గురించి మీరు, మీ తల్లిదండ్రులు ఏమని భావిస్తున్నారు? పాఠశాలలో, ఇంటిలో చర్చించండి.

## పండ్లతోటలు

నీటిసమస్యవల్ల కొందరు రైతులు సపోటా, నిమ్మవంటి తోటలను పెంచాలని భావించారు. ఈ పండ్లతోటలకు కేవలం కొంతకాలం నీటి సౌకర్యం కల్పిస్తే అవి సంవత్సరాల తరబడి పండ్లనిస్తాయి.



*చిత్రం 5.7 : సపోటా, నిమ్మ తోటలు*

- సలకంచెరువు వ్యవసాయ పద్ధతులలో ప్రధానంగా వచ్చిన మార్పులు ఏమిటి?
- వేరుసెనగ పంట ఎండిపోయినప్పుడు రైతులు ఏమి చేస్తారు?
- 'ఈ గ్రామంలో వరి పండించడం సాధ్యం కాదు' అని ఎందుకు భావిస్తున్నారు?



*చిత్రం 5.8 : బోరుబావి ద్వారా పెంచిన మిరప పంట*

## మార్కెట్

రైతులు తమ పంటలను ఎక్కడ అమ్ముతారో మీకు తెలుసా? సాధారణంగా ఒక వ్యాపార ప్రతినిధి పంటపొలాల వద్దకు వచ్చి పంటను కొనుగోలు చేస్తాడు. ఆ పంటకు ధరను పంటపొలంలో ఉండగానే నిర్ణయిస్తాడు. కొందరు రైతులు తమ ఉత్పత్తులను ట్రాక్టర్ల ద్వారా, ఎద్దుల బళ్ల ద్వారా పట్టణాలకు తీసుకొని వెళ్తారు. వీరికి పొలంలో అమ్మేవారికంటే ఎక్కువ ధర లభిస్తుంది. కొనుగోలుదారుల ఆధీనంలో మార్కెట్ ఉంటుందని ఆదినారాయణరెడ్డి అన్నారు.



*చిత్రం 5.9 : బోరుబావి కింద ఉన్న వరి పంట*

## ఇతర జీవనోపాధి మార్గాలు

ఈ గ్రామంలో వ్యవసాయం అనిశ్చితం. నీటివసతి బాగా ఉన్న ఇతర గ్రామాలకు పనుల కోసం సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు వెళుతున్నారు. జీవనోపాధికోసం రైతులు ఇతర వ్యాపకాలను చేపడుతున్నారు.

© SCERT not to be republished

## పశువుల పెంపకం

సలకంచెరువులో కొంతమంది రైతులు పాలకోసం ఆవులు, గేదెలు పెంచుతున్నారు. గ్రామంలో ఐదు,



చిత్రం 5.10 : గొర్రెల పెంపకం

ఆరు కుటుంబాల వారు జీవనోపాధికోసం గొర్రెలను పెంచుతున్నారు. నారాయణ స్వామికి 70 గొర్రెలున్నాయి. గొర్రె సంవత్సరానికి 2 సార్లు ఈనుతుంది. కొన్ని నెలల తర్వాత వాటిని అమ్ముతారు. గొర్రెలను కొండకు తీసుకెళ్ళి మేపుతారు. గొర్రెలు రోడ్డు పక్కన పెరిగే 'చిగర'చెట్ల ఆకులను తింటాయి.



చిత్రం 5.11 : బొగ్గుబట్టీల ఏర్పాటు

## కాల్చిన బొగ్గు

జయరాం, అతని ఇద్దరు స్నేహితులూ బొగ్గుబట్టీలు ద్వారా కొంత ఆదాయం పొందుతున్నారు. మొదటగా వారు బీడు భూములు, కొండలలలో దొరికే సర్కారు తుమ్మ మొద్దులను సేకరించి వాటిని ఒక కుప్పగా పేరుస్తారు. వాటిపై గడ్డిని, బురద మట్టిని కప్పి, లోపల నిప్పుపెడతారు. తుమ్మ చెట్ల మొద్దులు కాలి కర్రబొగ్గు తయారవుతుంది. ఈ బొగ్గును పరిశ్రమలకు అమ్ముతారు. ఈ పనిచేయటానికి దాదాపు రెండు నెలల సమయం పడుతుంది.



చిత్రం 5.12: కాలుతున్న బొగ్గుబట్టీలు

© SCERT not to be republished

## సిమెంట్ ఇటుకలు

నాగరాజుకు ఒక చిన్న సిమెంట్ ఇటుకల ఫ్యాక్టరీ ఉంది. దాదాపు 10 మందికి సంవత్సరంలో 4 నెలల పాటు ఆ ఫ్యాక్టరీలో జీవనోపాధి దొరుకుతుంది. ఇక్కడ ఒక్కోసారి 10 వేల ఇటుకల వరకు తయారుచేస్తారు. దీనికి దాదాపు రెండు నెలల సమయం పడుతుంది. వాటిని అమ్మటానికి మరో నాలుగు నెలల సమయం పడుతుంది.

## సలకంచెరువులోని భూమి రాబోయే తరాల వారికి వ్యవసాయ యోగ్యమా?

పర్యావరణ శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం భూములు రాబోయే తరాలవారికి సారవంతగా ఉండేలాగా మనం నడుచుకోవాల్సి ఉంటుంది. దీని కోసం మనం మంచి వ్యవసాయ పద్ధతులను పాటించాలి. నేలలను సారవంతం చేసే పద్ధతులను అనుసరించడం, భూగర్భ జలాలను పునరుద్ధరించు కోవడం, వ్యవసాయ భూములను, అడవులను, పచ్చిక బయళ్లను తగు పాళ్ళలో ఉంచడం వంటి చర్యలు తీసుకోవాలి. సలకంచెరువులోని భూమి భావి తరాలకు, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందని మీరు భావిస్తున్నారా? ఆ భూమిని వ్యవసాయానికి అనుకూలంగా మార్చడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలి?

## నివాసాలు

ఈ గ్రామం చిన్న కొండల దిగువన ఉంది. గ్రామంలో రెండు కాలనీలు ఒకదానికొకటి దగ్గరగా ఉన్నాయి. దాదాపు 300 కుటుంబాలు, 1200 మంది ప్రజలు ఉన్నారు. వీరిలో వివిధ కులాలకు చెందిన 200 కుటుంబాల వారికి అత్యధిక భూమి ఉంది. గ్రామంలో ఇద్దరు, ముగ్గురు రైతులకు మాత్రమే 20 ఎకరాలకు మించిన భూమి ఉంది. మిగిలిన కుటుంబాలన్నింటికీ అర ఎకరం నుంచి 5 ఎకరాల భూమి మాత్రమే ఉంది. ఈ గ్రామం, పక్క గ్రామాలలో దొరికే రోజుకూలీపనులపై ఆధారపడి మిగిలిన 100 కుటుంబాలవారు జీవిస్తున్నారు.



*5.13 : కొండ కింద ఉన్న పల్లె*

పూర్వకాలంలో పాత ఇండ్ల నిర్మాణంలో కర్రను ఎక్కువగా ఉపయోగించగా, కొత్త ఇండ్లకు ఉక్కు ఇటుకలు, కాంక్రీటులను వినియోగించారు. చాలా వరకు ఇళ్లు రాళ్ళు, బురద మట్టితో నిర్మితమైనవి. చుట్టుపక్కల గల రాతి గనులలో సులభంగా రాళ్ళు లభించడం దీనికి కారణం. పేదప్రజలు పూరిగుడిసెలు, రేకు ఇళ్ళలో నివసిస్తున్నారు. ఇది విద్యుదీకరణ చెందిన గ్రామం. గతంలో సలకంచెరువు ప్రజలు తాగే నీటికోసం బావుల మీద ఆధారపడేవారు. ప్రస్తుతం అక్కడ ఒక ఓవర్ హెడ్‌టాంక్ (రక్షిత మంచినీటి పథకం) ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఒక బోరు పంపు ద్వారా నీటిని ట్యాంకులో నిల్వ చేస్తున్నారు. ప్రతీ రెండు రోజుల కొకసారి నీటిని కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు.



*5.14 : వీధిలో ఉన్న కొత్త, పాత ఇళ్లు*

© SCERT not to be republished

## రోడ్లు, మార్కెట్లు

గ్రామంలో కూరగాయలు, నిత్యావసర వస్తువులు మొదలైనవి అమ్మే ఒక చిన్న అంగడి ఉంది. అనంతపురం నుంచి తాడిపత్రికి వెళ్ళే ప్రధాన రహదారితో అనుసంధానం చేసిన ఒక మట్టిరోడ్డు ఈ గ్రామానికి ఉంది. క్రయ విక్రయాలకోసం ప్రజలు పట్టణాలకు వెళతారు.





*5.15 : ఊరిలో ఉన్న చిన్న కిరాణా కొట్లు*

**కీలక పదాలు**

| | | |
|---|---|---|
| పీఠభూమి | చెరువులు | పశువుల పెంపకం |
| దక్కను పీఠభూమి | భూగర్భజలం | చౌడు నేలలు |
| కరువు | కాంటూర్‌బడ్డింగ్ | |

## మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి!

1. మైదానాలలోని గొట్టపు బావులను, పీఠభూములలోని గొట్టపు బావులతో పోల్చండి.
2. సలకంచెరువు, పెనమకూరులలోని పంటల రీతులలోని మార్పులను, వాటి మధ్య పోలికలు, భేదాలను సరిపోల్చండి.
3. సలకంచెరువులాంటి ప్రాంతాలలో వ్యవసాయం లాభదాయకమైన వృత్తి అని మీరు భావిస్తున్నారా?
4. వర్షాలు బాగా కురిస్తే ఈ గ్రామంలో ఎలాంటి మార్పులు వస్తాయి?
5. ఈ గ్రామంలోని నేలలను సారవంతంగా చేయటానికి కొన్ని మార్గాలను సూచించండి.
6. మీ గ్రామంలో ఉన్న వ్యవసాయేతర వృత్తులు ఏమిటి? వాటిలో ఏదైనా ఒక వృత్తిని గురించి వివరంగా తెలుసుకోండి.
7. ఈ కింద ఉన్న మాటలను ఒక వ్యాక్యంలో వివరించండి.

| క్రమ సంఖ్య | అంశం | సలకంచెరువు |
|---|---|---|
| 1. | నేల | |
| 2. | నీరు | |
| 3. | పంటలు | |
| 4. | మార్కెట్ | |
| 5. | వృత్తులు | |

8. ఆంధ్రప్రదేశ్ పటంలో ఈ క్రిందివానిని గుర్తించుము

(ఎ) అనంతపురం (బి) అనంతపురం నుండి తాడిపత్రి వెళ్లే జాతీయ రహదారి



© SCERT not to be republished